**మార్నింగ్ సైడ్ అవెన్యూ రోడ్డు మీద దూసుకుపోతోంది ఫోర్డు కారు. రెడ్ లైట్ వెలగడంతో తూనీగల్లా వెళ్తున్న కార్లన్నీ ఠక్కున బారులుతీరి ఆగిపోయాయి. కారులో కూర్చుని ఇరువైపులా పరికించి చూసింది నిశ్చల.**

**ఫాగ్ సీజన్ ప్రారంభం అయ్యే తరుణంలో చెట్ల ఆకులన్నీ పంచ రంగుల రామచిలుకల్ని జ్ఞప్తికి తెస్తున్నాయి. పసుపు పచ్చా, ఎరుపూ, కనకాంబరం రంగులుగా మారిన ఆకులు జవరాలి సోయగంలా వింతైన అందాలు విరజిమ్ముతున్నాయి.**

ఇప్పుడు పెళ్ళికూతుళ్ళలా వున్న ఈ చెట్లన్నీ ఇంకొక్క నెల రోజుల్లో మచ్చుకి ఒక్క ఆకు కూడా లేకుండా పోయి, మోళ్ళు మాత్రం మిగులుతాయి. ఇప్పుడు మాత్రం 'చూడండి మా దివ్య సుందర వదనాలు' అంటూ అందాల పోటీల్లో గెలిచిన అమ్మాయిలు నిలబడినట్టు తమ లావణ్యాన్ని ప్రదర్శిస్తున్నాయి.

ఆకులు నామరూపాలు లేకుండా పోయింతర్వాత అస్థి పంజరాల్లా తయారౌతాయి. స్ప్రింగ్ సీజన్ నాటితేనే వాటికి పునర్జన్మ.

పోయింది గానీ డాక్టర్ గిరీ రాలేదు టొరంటోలో. ఆమె స్వదేశంలో ఉస్మానియాలో మెడిసిన్ చేసింది.

ఆమె భర్త శ్రీకిరణ్ డబ్బు కోసం ఏదైనా చేయగల సమర్థుడు. ఎప్పుడెప్పుడు నిశ్చలకు ఉద్యోగం వస్తుందా, ఎప్పుడెప్పుడు డాలర్లతో ఇండియాలోను, కెనడాలోను బ్యాంకులన్నీ నింపుదామా అని తహతహలాడి పోతున్నాడు.

నిశ్చల వచ్చిన రెండు నెలలకంతా కారు డ్రైవింగ్ నేర్చుకుంది. అప్పుడప్పుడూ కిరణ్ అఫీషియల్ వర్క్ మీద ఏదైనా ఊరు వెడితే ఆ కారు తను తీసుకుని

# డాక్టర్ నిశ్చల

## కె. సరోజ

వసంత రుతువులో చెట్లు చిగిర్చి కోయిలమ్మలు 'కుహూ, కుహూ' అంటుంటే ప్రకృతి శోభాయమానంగా వుంటుంది భారతదేశంలో. కానీ ఇక్కడ కెనడాలో చెట్లు చిగురు తొడిగేది మండు వేసవిలో. ఆ నిప్పులు చెరి[illegible]ద జూన్ నెలలో ఆరంభమౌతుంది. మరీ ఆరంభ శూరత్వం కాకుండా మూడు, నాలుగు నెలలు అతి వలాకీగా వుంటాడు సూర్య భగవానుడు...

గ్రీన్ లైట్ వెలగడంతో తన ఆలోచనలకు స్వస్తి చెప్పి కారు స్టార్ట్ చేసింది నిశ్చల.

సంవత్సరం క్రిందట కెనడా వచ్చింది నిశ్చల. ఆమె భర్త శ్రీకిరణ్ ఛార్టర్డ్ ఎకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు. ఆమె వచ్చి ఇన్ని రోజులైనా ఆమె ఆమెగానే. మిగిలి

నాలుగు రోడ్లూ చుట్టబెట్టి వస్తుంటుంది.

* * *

"నిశ్చలా! నువ్వు క్వాలిఫికేషన్ ఎగ్జామ్స్ వ్రాయకపోతే లాభం లేదు" అన్నాడు శ్రీకిరణ్.

నిశ్చల నిశ్చలంగా కూర్చుని టీ.వీ. చూస్తోంది.

"నిన్నే! మాట్లాడవేమిటే?" ఈసారి అతని స్వరం కరుగ్గా వుంది.

ఇంక తప్పదనుకుని "ఊ?" అన్నది.

"చెప్పేది నీకే. రేపు ప్రొద్దునో, మధ్యాహ్నమో డౌన్ టౌన్ లైబ్రరీకి వెళ్ళి నీకు అవసరమైన పుస్తకాలు తెచ్చుకుని చదవడం మొదలుపెట్టు" ఆమె మాట్లాడకపోయినా తను చెప్పదల్చుకున్నది చెప్పక మానడం లేదతను.

మర్నాడు శ్రీకిరణ్ ఆఫీసు నుంచి రాగానే కాఫీ ఇచ్చింది నిశ్చల.

అతనికి కాఫీ కంటే ముఖ్యం ఆమె లైబ్రరీకి వెళ్ళిందో, లేదో తెలుసుకోవడం. "కాఫీకేం తొందర్లేదు కానీ నువ్వు లైబ్రరీకి వెళ్ళొచ్చావా? పుస్తకాలు తెచ్చావా?" అడిగాడు.

"లేదు."

"ఏం? ఎందుకని?"

"నాకు వెళ్ళాలని లేదు."

"కావలిస్తే కారు వుంచేవాణ్ణిగా! నీక్కావాలంటే సెకండ్ హాండ్ కారొకటి కొంటాను"

"మీరు మీ కారుంచినా, సెకెండ్ హాండ్ కారు కొన్నా, హెవెన్ బ్రాండ్ కారు కొన్నా నాకు ఏమీ చదవాలని లేదు. అయిదేళ్ళు ఎలాగో కష్టపడి మెడిసిన్ అయిందనిపించాను. ఇప్పుడు ఉద్యోగం లేకపోతే ఏం మునిగిపోయిందీ? నాకా పరీక్షలూ అవీ రాసే ఓపిక లేదు"

"టొరంటో రోడ్లన్నీ సర్వే చేసి రమ్మంటే వెళ్ళగలవ్?" వెక్కిరించాడు.

"అదీ నాకిష్టమైతేనే!"

"మొండి ఘటం!"

"లేకపోతే నాచేత సర్కస్ చేయిద్దామనుకున్నారా?"

"నీతో మాట అనవసరం. ఏది ఏమైనా సరే, బ్రహ్మ రుద్రాదులు దిగివచ్చినా సరే నువ్వు ఎగ్జామ్స్ వ్రాయాల్సిందే."

"అదే- బ్రహ్మ రుద్రులు దిగివచ్చినా సరే నేను రాయను."

"నువ్వు ఉద్యోగం చెయ్యాల్సిందే" ఖచ్చితంగా అన్నాడు.

"ఉద్యోగం చెయ్యనని నేనన్నానా? ఇప్పుడు నాకున్న ఎం.బి.బి.ఎస్. క్వాలిఫికేషన్‌తో ఉద్యోగం వస్తే మహారాజులా చేస్తాను. అయిదేళ్ళు నేను కష్టపడి చదివింది అప్పలమ్మలా అంట్లు తోముతూ కూర్చోవడానికనుకున్నారా?"

"అయితే మరి నువ్వీ పరీక్షలన్నీ పాసు కాక తప్పదు. పరీక్షలు పాసైతే తప్ప ఇక్కడ నీకు ఉద్యోగమివ్వరు"

"నాకింక ఏమీ చదువుదామని లేదు"

"చదవకపోతే ఎట్లా కుదురుతుందీ? ఇండియాలో అయితే ఏ చెట్టు కింద ప్రాక్టీసు పెట్టుకున్నా పేషెంట్లొస్తారు కాని, కెనడాలో ప్రైవేట్ ప్రాక్టీస్ నాట్ ఎలౌడ్ అని నీకు తెలుసుగా!"

"అయితే?"

"యూ హేవ్ టు స్టడీ! దేరీజ్ నో అదర్ వే"

"ఐ సే ఐ డోంట్ వాంట్ టు స్టడీ! ఐ డోన్ట్ మైండ్ స్టేయింగ్ ఎట్ హోమ్"

"డాక్టర్‌వైయుండీ, కెనడా వచ్చి ఇంట్లో కూర్చోవడమేమిటే? అసలా మాట అనడానికి సిగ్గెయ్యడం లేదూ?"

"డాక్టర్ల గతి మళ్ళీ మళ్ళీ పరీక్షలు వ్రాయవల్సిన దౌర్భాగ్యపు స్థితి అని నాకు తెల్సుంటే అసలు కెనడా రాకపోదును! అయినా ఇంట్లో వుండి చేయగలిగే పను లన్నీ నేను చేయడం లేదూ- బ్యాంకు పన్ల దగ్గర నుంచీ గ్రోసరీస్ తేవడం వరకూ!"

"ఉద్ధరించావ్‌లే! నువ్వు పరీక్షలు రాయాల్సిందే! డాక్టర్‌గా వర్క్ చేయాల్సిందే!"


"ఏ ఫేక్టరీలోనో పేకరుగానైనా చేరుతానుగానీ నేను మట్టుకూ యింక చదవనుగాక చదవను"

నిక్కచ్చిగా చెప్పింది నిశ్చల.

"ప్రతిదీ కష్టే, కొట్టే, తెచ్చే అన్నట్లు మాట్లాడటం బాగా అలవాటైంది నీకు. సున్నితంగా మాట్లాడలేవూ!"

"మనిషినిబట్టి మాట్లాడటం నా అలవాటు"

"ఛీ ఛీ" అంటూ అతను బెడ్‌రూమ్‌లో కెళ్లాడు. తిరిగి టి.వి. వాచ్ చేయసాగింది నిశ్చల.



* * *

రెండేళ్ళు గడిచాయి.

నిశ్చల నోవా స్కోషియా బ్యాంక్‌లో క్లర్క్‌గా చేరింది. శ్రీకిరణ్ ఆమెను పోరుపెట్టడం మానలేదు.

చెప్పులోని రాయి, చెవులోని జోరీగలాగా అతని వేధింపులకీ, సాధింపులకీ అంతూ-పొంతూ లేకుండా పోయింది. సవతి పోరు నయమనిపించేలా అతనింట్లో వున్నంతసేపూ చిటపట్లాడిపోతుంటాడు.

తనకేం పట్టనట్లు తన పని చేసుకుపోతున్న నిశ్చలను రెచ్చగొట్టి పోట్లాడితేగాని అతనికి తృప్తి కలగడం లేదు.

ఆ పద్ధతికి విరుద్ధంగా వున్న రోజు అతను అసహనంగా అయిపోతాడు.

ఆ రోజు ఆదివారం. వీకెండ్ వస్తే శ్రీకిరణ్ నిశ్చలని మరింత విసిగిస్తున్నాడు.

"నిశ్చలా! ఇకనైనా నీ పట్టుదల మానవా?"

"... ... ..."

"ఏమిటా మౌనం?"

"నేను చదవలేనని ఎన్ని లక్షలసార్లు చెప్పాలి?"

"ఈ బోడి బ్యాంక్ ఉద్యోగం కోసం కాదు నిన్ను చేసుకుంది. ఏదో డాక్టర్‌వి కదా అని చేసుకున్నాను గానీ నువ్వేం అందాల భరిణెవని కాదుగా!"

"మీరెందు కోసం చేసుకుంటున్నారో ముందుగా చెప్పకపోవటం మీ మొదటి తప్పు! ఇప్పుడు నన్నిట్లా బలవంతపెట్టడం రెండో తప్..."

"షేరుముయ్"- చెయ్యెత్తాడు.

"కొడతారుగూడానా? అంతవరకు వచ్చిందన్న మాట వ్యవహారం!

"ఇందుకే నన్నమాట మీరు నన్ను పెళ్ళాడింది? నేనేం అందాల భరిణనని చెప్పలేదుగానీ- తమరు నవ మన్మధాకారులా?"

"అనవసరంగా నోరు పారేసుకోక మెడికల్ ఎగ్జామ్స్ రాయి"

"ఇంకొక్కసారి ఆ మాటన్నారంటే మర్యాద దక్కదు. భర్తగదా అని గౌరవిస్తున్న కొద్దీ నేనంటే తేలిగ్గా మాట్లాడుతున్నారు"

"అయితే ఈ బ్యాంక్ ఉద్యోగం మానెయ్!"

"అది నా ఇష్టం. మీరిలా పగలు రాత్రీ నన్ను 'బగ్' చేశారంటే మాత్రం యింక సహించేది లేదు!"

అతనింకేదో అనబోయే లోపల ఆమె చర్రున లోపలికి వెళ్ళిపోయింది.

బెడ్ రూమ్‌లోకి తనూ వెళ్ళి సాధించడం మొదలు పెట్టాడు శ్రీకిరణ్.

ఇంక లాభం లేదనుకొని చకచకా కోటూ, బూట్లూ వేసుకుని "తలుపు వేసుకోండి" అంటూ అతనికి మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ఎలివేటర్ వైపు నడిచింది.

'డాక్టరైతే బంగారు పిచ్చుక లాంటిదనీ, కాస్త కష్టపడితే డాలర్లు కుప్పలుగా వచ్చి పడతాయనుకున్నందుకు దీన్ని పదే పదే పుష్ చెయ్యాల్సొస్తోంది! కొరకరాని కొయ్యగా తయారౌతుంది. ఏమైనా సరే తను ఓడిపో కూడదు!' దృఢంగా అనుకున్నాడు శ్రీకిరణ్.

* * *

స్నో పూల జల్లులా కురుస్తూనే వుంది. అడుగు వేస్తే 'తెల్లటి డ్రై 'స్నో' గరగరమంటూ కాళ్ళకు తగుల్తుంటే తొలకరి జల్లు పడినప్పటి పులకరింతలా వింత అనుభూతి కల్గుతోంది.

చెట్లమీద ఆకుల స్థానంలో మంచి ముత్యాలు పొదిగినట్లు, వెండిపూలు పూచినట్లువుంది. అక్కడి ప్రకృతి సౌందర్యం కన్నుల పండుగ చేస్తోంది.

బరువైన, పొడవైన కోట్లూ, స్నో బూట్సు వేసుకుని బస్సు స్టాపుల్లో మాత్రం కొద్దిమంది మనుష్యులు కనుపిస్తున్నారు.

చీమల బారుల్లా పోతున్నాయి కార్లు.

మనుష్యులు తక్కువా, కార్లెక్కువా! ఇద్దరు మనుషులకూ రెండు కార్లు. బయటికి వెళ్తే రోడ్లమీద కార్లు తప్ప నరవానర శూన్యం. నరవానర కావాలంటే ఏ షాపింగ్ మాల్‌కో వెళ్ళవల్సిందే.

కారు డెడ్‌ఎండ్‌లో పార్క్ చేసాడు జాక్.

అతని పక్కనే కూర్చున్న నిశ్చల అతన్ని క్రీగంట చూస్తూ మధ్య మధ్య నవ్వుతూ మాట్లాడుతున్నది.

జాక్ నిశ్చల కొలీగ్.

"ఐ లవ్ యూ! నిచ్‌లా!" అన్నాడు జాక్.

"ఐ టూ... ..."

అతని మెడచుట్టూ చేతులు వేసింది.

"ఐ లవ్ ఇండియన్ వే ఆఫ్ లైఫ్. యూ నీడ్ నాట్ వర్క్ ఎనీమోర్! ఐ డోంట్ గివ్ మచ్ ఇంపార్టెన్స్ టు 'బ్యూటీ' బట్, ఫర్ మీ యు ఆర్ బ్యూటిఫుల్" అంటూ ఆమెను ముద్దు పెట్టుకున్నాడు జాక్.


నిశ్చల తన్మయత్వంతో పరవశించిపోతోంది.

"యూ ఆర్ వెరీ వెరీ హేండ్‌సమ్ మైడియర్ జాక్"

మనస్ఫూర్తిగానే అన్నదా మాట.

"థ్యాంక్యూ! డార్లింగ్" చిరునవ్వు నవ్వాడు జాక్.

* * *



"ఇదేనా నీ నిర్ణయం?" అడిగాడు శ్రీకిరణ్.

"ఇంకా సందేహంగా వుందా?" నవ్వింది నిశ్చల.

"అయితే ఆ జాక్‌గాడ్ని వలచావన్నమాటే!"

"అన్నమాటేం ఖర్మ, ఉన్నమాటే!"

"అందుకే యిలాంటి సన్యాసి ఉద్యోగాలు వెయ్యొద్దన్నది!"

"సన్యాసి ఉద్యోగం కాకపోతే ఇంకేదో నవాబు ఉద్యోగం. జాక్‌గాకపోతే యింకో గ్రీక్ దొరక్కపోయే వాడా! నిజంగా నేను కావాలనుకున్న రోజున నన్నెవరూ ఆపలేరు.

"మీకు కావలసింది భార్య కాదు. వేలకు వేలు డాలర్లు సంపాదించి, మిమ్మల్ని బిలియనియర్ని చేయగలిగిన సహనశీలి అయిన ఓ డాక్టర్. ఆ వ్యక్తి భార్య కాకపోతే మీకు లాభం లేదు కనుక, పెళ్ళి పేరుతో మీ కోర్కె తీర్చుకోవాలని ప్లాన్ వేశారు. ఆ విషయం నేను తెల్సుకోవడానికి కొంత కాలం పట్టింది. అయినా మించి పోలేదు లెండి.

"మీరు పెట్టే హింస నేను భరించలేను. మీ వాగుడంతా ఓర్పుగా వింటూ, మీరేం చేసినా 'మగవాడు –నన్నూ పోషిస్తాడు –నాకిక దిక్కులేదు' అంటూ మీ కాళ్ళమీద పడి మహా పతివ్రతలా నటించి సర్దుకుపోయే తత్వం కాదునాది. మీరు నన్ను పెట్టిన యమబాధ మా వాళ్ళందరికీ తెలియచేసి హడావుడి చేయడం అంతకంటే వచ్చదు. నేనేం చిన్న పిల్లనూ, చితక్క పిల్లనూ కాదు. పాతికేళ్ళు దాటిన దాన్ని. మీరు 'ఊ' అని కళ్ళెర్ర చేస్తే హడిలిపోయి, 'ఆ' అంటే బెదరిపోయి, కూర్చోమంటే కూర్చుని, నిలబడమంటే నిలబడే చదువులేని, ఆర్థికంగా నిలబడలేని పిరికి అమాయకురాల్ని అసలు కాదు. మీరంటే నాకున్న కొంచెం గౌరవం కూడా మీరు నిలుపుకోలేక పోయారంటే అది మీ మూర్ఖత్వం. మీకు ప్రత్యేకంగా డైవోర్సు కావాలంటే కోర్టుకెళ్ళినా నాకేం ఫరవా లేదు. అందువల్ల మన మెలాగూ కలవం.

"మన మార్గాలు విభిన్నమైనవైనప్పుడు విడిపోవడం ఇద్దరికీ శ్రేయస్కరం.

"సమాంతర రేఖలుగా వుండటం నాకు పూర్తిగా అయిష్టం."

"మీ పెద్దవాళ్ళకేం జవాబు చెప్తావ్?"

"మా వాళ్ళ గురించి మీకెందుకు బాధ? ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో, ఎప్పుడు చెప్పాలో నాకన్నీ లక్షణంగా తెలుసు.

"ఇంకో గంటలో జాక్ వస్తాడు.

నేను వెళ్ళిపోతాను. నాకు సంబంధించిన వస్తువులన్నీ తీసుకున్నాను.

మనం గడిపిన ఈ మూడేళ్ళ వైవాహిక జీవితం ఓ పీడకలగా భావిస్తాను."

ఒళ్ళు మండింది శ్రీకిరణ్‌కి.

"కెవడియున్న సంగతి నీకు తెలిస్తే యిట్లా పేలవ్. రెండు మూడేళ్ళలో ఆ జాక్‌గాడికి నీ మీద మోజు తీరిపోతుంది. అప్పుడు పరుగెత్తుకుంటూ నా దగ్గరికి వస్తే ఫలితం శూన్యం."



"ఎక్కవలసిన ఫ్లైట్ వెళ్ళిపోతుందంటారు! అంతేగా! ఆ విమానం నన్ను గమ్యం చేర్చలేదనీ, దానికంతటి శక్తి లేదనీ తెలిసి తెలిసీ ఆ ఫ్లైట్ కోసం పరుగులెత్తేటంత అవివేకిని కాదు. ఆ విషయం మీకూ రూఢిగా తెలుసు. అందుకే నా సమస్యను నేనే పరిష్కరించుకున్నాను. నా మార్గాన్ని నేను ఎన్నుకున్నాను."

దృఢ చిత్తంతో, కించిత్ గర్వంగా, మరింత ఆత్మస్థైర్యంగా పలికింది నిశ్చల.

అలా గంటసేపూ వాగ్వివాదాలు జరుగుతూనే వున్నాయి.

జాక్ తను వచ్చినట్లు సూచనగా క్రింద నించి బజర్ చేశాడు.

"ప్లీజ్ కమ్ అప్" పిల్చింది నిశ్చల.

ఆరడుగుల అందగాడు జాక్‌ని చూసి నిర్ఘాంత పోయాడు శ్రీకిరణ్. సామాన్యంగా వున్న నిశ్చల ముందు జాక్ అందం మరీ కొట్టొచ్చినట్లు కన్పించింది తనికి.

వస్తూనే నిశ్చల చెక్కిళ్ళు ముద్దు పెట్టుకున్నాడు జాక్.

అసూయతో విలవిలా తన్నుకు పోయాడు శ్రీకిరణ్.

"వెళ్తున్నాం" అన్నది నిశ్చల.

షేక్ హేండిచ్చాడు జాక్.

వాళ్ళిద్దరూ ఒకరి నొకరు పెనవేసుకుని నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ ఒకే లతలా నడచి వెళ్తుంటే అప్రతిభుడై వాళ్ళు వెళ్ళిన వైపే చూస్తూ తలుపు వేసుకోవడం కూడా మరిచిపోయాడు శ్రీకిరణ్.

●